విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

విద్యార్థుల్లో క్రీడాసక్తి పెంచాలి

- వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు
- ముగిసిన ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడోత్సవాలు

వర్ధన్నపేట, సెప్టెంబర్ 30: మూడు రోజులపాటు జరిగిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్‌ఐ) జోనల్‌స్థాయి క్రీడోత్సవాలు సోమవారం ముగిశాయి. రాయపర్తి, పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చాటారు. విజేతలకు ఎమ్మెల్యే నాగరాజు హాజరై బహుమతులు అందించి అభినందించారు. సెలక్టర్లు అత్యంత ప్రతిభ చూపిన వారిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి కల్పించాలని పీఈటీలకు సూచించారు. ఎంఈవో శ్రీధర్, అసోసియేషన్ ప్రతినిధులు రఘువీర్, సోమన్న, వెంకటేశ్వర్లు, ఆయా పాఠశాలల పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏస్టీఆర్‌నగర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

కాశీబుగ్గ: గ్రేటర్ వరంగల్‌లోని 14వ డివిజన్ ఎస్టీఆర్‌నగర్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్వ రాజేందర్ కోరారు. సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. పిట్ట నగేష్, ఆరుూర్ కుమార్, ఓర్సు అంజయ్య, కొమ్ము వినయ్, ఎస్‌కె శైజాది, కస్తూరి భరత్, శోభ, రఘు, సందీప్, అజయ్, వెంకటరాజ్యం, రమ్మ, ప్రమీల, సరోజన, రజిత పాల్గొన్నారు.

సన్మానం పొందిన ఉపాధ్యాయులతో లయన్స్ క్లబ్ ప్రతినిధులు

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 30: ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని అంతర్జాతీయ లయన్స్ 320 జిల్లా గవర్నర్, ప్రముఖ విద్యావేత్త కుందూరు వెంకట్ రెడ్డి అన్నారు. హనుమకొండలోని లయన్స్ భవనంలో ఆదివారం రాత్రి జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. బొమ్మినేని నర్సింహారెడ్డి అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. అందరికీ మార్గనిర్దేశం చేయడంలో గురువే ప్రధానమన్నారు. జిల్లా రెండో ఉప జిల్లా గవర్నర్ నరహరి సుధాకర్‌రెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ కటంగూరు రాంగోపాల్‌రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి, ముచ్చ రాజిరెడ్డి, తమ్మెర లక్ష్మి నరసింహారావు, జిల్లా క్యాబినెట్ కార్యదర్శి సయ్యత్ హబీబ్, కోశాధికారి కుందూరు నివేదిత రెడ్డి, డాక్టర్ వద్దిరాజు శ్రీకాంత్, రేవూరి రమణారెడ్డి, పుట్ట హరికిషన్‌రెడ్డి, సుభాశ్, అంజిరెడ్డి, వేలూరి శారద, రీజియన్ చైర్మన్లు జన్నపురెడ్డి రాజిరెడ్డి, సురేష్‌కుమార్, పెద్ది రేవతి, జోన్ చైర్మన్‌లు గుండా వాసుదేవ్, మార్గం ప్రభాకర్, రేగురి శ్రీదేవి, చల్ల రఘునాథ్‌రెడ్డి, మోబిన్ పాల్గొన్నారు. హనుమకొండ ట్రై సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాఠశాలలు, కళాశాలలు, గురుకుల పాఠశాలల నుంచి ఎంపిక చేసిన 62 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేశారు.

చేపల ఆరోగ్య నిర్వహణపై శిక్షణ

కరీమాబాద్: మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో చేపల వ్యాధి నిర్ధారణ, ఆరోగ్య నిర్వహణపై 5రోజుల శిక్షణ సోమవారం ప్రారంభమైంది. ప్రధాన శాస్త్రవేత్త రాజన్న మాట్లాడుతూ రైతులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
కెనరా బ్యాంక్ నయీంనగర్ శాఖ,
కెయుక్రాస్‌రోడ్, కెయుసిఆర్ తెస్తీజిజెనెస్ పార్క్, నయీంనగర్, హనుమకొండ. సెల్: 8790654928

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ దిగువ పేర్కొన్న వ్యక్తులు శాఖయందు బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి ఋణము తీసుకొనియున్నారు. గడువు తేదీలోగా బకాయి చెల్లించనందున ఎన్ని నోటీసులు పంపిననూ ఋణము చెల్లించని కారణంగా ది. 04-10-2024 శుక్రవారం సాయంత్రం 4.00 గం.లకు ఆ శాఖ ఆవరణ యందు బహిరంగ వేలం వేసి వారి పేరున ఉన్న బకాయిలను జమ కట్టుకోబడును. షరతులు 1) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 10,000/- లు ధరావత్తు చెల్లించి వేలము తేదీన సా।। 3.00 లోపు నమోదు చేయించుకోవలెను. 2) ఏ కారణము చూపకనే వేలం తిరస్కరించుటకు గానీ, వేలం ఆపివేయుటకు గానీ వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారాలు కలవు. 3) మిగిలిన వివరాలకు బ్యాంకు వేళల యందు సంప్రదించగలరు.

క్ర.సం.	ఖాతాదారుని పేరు వివరాలు	అకౌంట్ నెం.	బంగారం బరువు గ్రా.లలో
1	పాసుల శ్రీనివాస్, ఇ.నెం. 10-456-5, 2వ అంతస్తు, ప్రేమ్‌నగర్‌కాలనీ, మల్కాజిగిరి, సికింద్రాబాద్.	6623836003433	40.2

సం/- బ్రాంచి మేనేజర్, నయీంనగర్ శాఖ

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముప్పర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936

NTW-326316

CHANGE OF NAME

I, **BURU LAXMI** (New Name), Previously called **NARAGONI SWARNALATHA** (Old Name), and R/o H.No. 55-3-192/1/E, Sai Nagar Colony, Bheemaram Vill, Hasanparthy Mdl, Hanumakonda Dist - 506015, T.S., India and solemnly declare

CHANGE OF NAME

★I, **AMENA PARVEEN** W/o **INKESHAF AHMED**, R/o. H.No. 4-8-18, Opp. Police Station, Hanamkonda, Warangal - 506001, Telangana. Have changed my name to **AMEENA PARVEEN** and solemnly declare.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లేతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

- కలెక్టర్ సత్యశారద
- ప్రజావాణికి 103 దరఖాస్తులు

బాలుడికి పౌష్టికాహారం తినిపిస్తున్న కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, సెప్టెంబర్ 30: వరంగల్ కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణిలో 103 వినతులను కలెక్టర్ సత్యశారదకు సమర్పించారు. దుగ్గొండి మండలం తిమ్మంపేటకు చెందిన సమ్మక్క (83) ఇద్దరు కొడుకులు భాస్కర్, శ్రీనివాస్ ఎనిమిది ఎకరాలు, రెండు పెద్ద ఇండ్లు.. సుమారు రూ.50లక్షల విలువైన ఆస్తులు తీసుకొని తనను పట్టించుకోవడం లేదని, ప్రస్తుతం అనారోగ్యంతో గవిచర్లలోని కూతురు సరోజన ఇంట్లో ఉంటున్నట్లు పేర్కొంది. షుగర్‌తో కుడికాలు తొలగించి రెండేళ్లు అవుతుండగా పింఛన్ అప్రూవ్ కావడంలేదని రామన్నపేటకు చెందిన తమ్మినేని మోహన్‌రావు ఫిర్యాదు చేశాడు. జాబ్ క్యాలెండర్ ద్వారా వరంగల్ జిల్లాలోని మ్యూజిక్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ ఆర్ట్ క్రాఫ్ట్ అండ్ మ్యూజిక్ అన్ ఎంప్లాయ్‌డ్ అసోసియేషన్ బాధ్యులు విజయ్, ప్రవీణ్ వినతిపత్రం ఇచ్చారు. న్యాయవాదులకు రక్షణ కల్పించాలని కోరుతూ ది డిస్ట్రిక్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తీగల జీవన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. అన్న కొడుకుని దత్త తీసుకుంటే ఆస్తులు తీసుకొని రోడ్డున పడేశాడని వర్ధన్నపేట డీసీ తండాకు చెందిన రకి, జగ్య వృద్ధ దంపతులు వినతిపత్రం ఇచ్చారు. 7 ఏడు ఎకరాలు తన పేరు మీద చేసుకున్నాడని, అతడిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, అధికారులు నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. 103 దరఖాస్తుల్లో 53 రెవెన్యూ శాఖకు చెందినవి కాగా, మిగతావి డీఈవో, డీడబ్ల్యూవోసీ, వ్యవసాయశాఖలకు చెందినవని చెప్పారు. అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి, ఆర్డీవో కృష్ణవేణి పాల్గొన్నారు.

పిల్లలకు పోషకాహారం అందించాలి

పిల్లల ఎదుగుదలకు పోషకాహారం అందించాలని కలెక్టర్ సత్యశారద అన్నారు. సోమవారం ఖిలావరంగల్ ముదిరాజ్ భవనంలో పోషణమాసం ముగింపు కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్టాళ్లను పరిశీలించి, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి హైమావతి, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ కార్తీక్, డీఆర్డీవో కౌసల్యాదేవి, కార్పొరేటర్లు బైరబోయిన ఉమ, గుండు చందన, పోశాల పద్మ, పల్లం పద్మ, వరంగల్, వర్ధన్నపేట సీపీడీవోలు విద్య, డేబోరా, ఏసీడీపీవో హేమలత, ఖిలావరంగల్ సెక్టార్ సూపర్‌వైజర్ బీ కల్యాణి పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నాలు, నిరసనలు

నిరసన తెలుపుతున్న జిల్లాలోని ఏఈవోలు

కోళ్ల పరిశ్రమను మూసి వేయాలని కోరుతున్న రాయపర్తి వాసులు

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సోమవారం వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నాలు, నిరసనలు చేపట్టారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. తిరుమలలో లడ్డూ కల్తీపై విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బైఠాయించారు. లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని నినదించారు. భజరంగ్ దళ్ తెలంగాణ ప్రాంత సంయోజక్ శివ రాములు, వరంగల్ విభాగ్ సహ ప్రముఖ్ శ్రీరాం ఉదయ్‌కుమార్, వరంగల్ మహానగర అధ్యక్షుడు కేశిరెడ్డి జయపాల్‌రెడ్డి, కార్యదర్శి వెలంగందుల రాజు, కొల్లూరి ఆదిత్యసాయి, తోకల ఓంకుమార్, పెండ్లి సునంద్, గన్ను రామానుజం, తాళ్లపెల్లి రమేశ్ పాల్గొన్నారు. రాయపర్తి మండల కేంద్రంలో మంచినీటి చెరువు సమీపంలో శ్రీ సత్యనారాయణస్వామి పౌల్ట్రీ హేచరీస్‌ను మూసి వేయాలని కోరుతూ స్థానికులు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. కాకతీయులకాలం నుంచి ప్రజల దాహార్తి తీరుస్తూ పొలాలకు సాగునీరు అందిస్తున్న ఈ చెరువు నేడు కోళ్ల పరిశ్రమ వ్యర్థాలతో కాలుష్యపు కోరల్లో చిక్కుందని తెలిపారు. నీరు కలుషితం కావడంతో రెండేళ్ల క్రితం రూ.5లక్షల విలువైన చేపలు చనిపోయినట్లు తెలిపారు. డిజిటల్ క్రాప్ సర్వే ఏఈవోలతో చేయించడం సరికాదని ఏఈవోలు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. క్షేత్రస్థాయిలో పంటలు తిరుగుతూ భూమిని కూడా ఫొటో తీసి ఆన్‌లైన్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 5వేల ఎకరాలను ఒక్క ఏఈవో చేయాల్సి ఉండగా, ప్రస్తుతం 6,500 నుంచి 8,500 ఎకరాల వరకు సాగు భూమి ఉందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,604 మంది ఏఈవోలతో 1.5కోట్ల ఎకరాలను సర్వే చేయడం అసాధ్యమన్నారు. జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

డీఎస్సీ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో జిల్లా ఫస్ట్ ర్యాంక్

మొండ్రాయి గ్రామ యువకుడి ప్రతిభ

నేతుల రాజు

సంగెం, సెప్టెంబర్ 30: డీఎస్సీ ఫలితాల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ రెండింటిలో జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించిన యువకుడికి అభినందనలు వెల్లువెత్తాయి. మండలంలోని మొండ్రాయికి చెందిన నేతుల రాజు స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్(పీడీ) 67మార్కులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పీఈటీ) 68.50 మార్కులతో జిల్లా మొదటి ర్యాంకు సాధించాడు. ఒకేసారి రెండు ఉద్యోగాలకు ఎంపికవడంపై గ్రామస్తులు అభినందించారు. బీటెక్ పూర్తి చేసిన అనంతరం బ్యాంకు పీఓ, క్లర్క్ పోస్టులకు ప్రిపేరైన అతడు ఇంటర్వ్యూల వరకు వెళ్లాడు. గ్రూప్స్ కూడా ప్రిపేరైన తర్వాత సూర్యపేటలో జోన్ కాళేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో 2019-21లో బీపీఈఎడ్ పూర్తి చేసి డీఎస్సీ రాసి ఫస్ట్ అటెమ్ట్‌లోనే రెండు పోస్టులకు జిల్లా ఫస్ట్ రావటంపై సంతోషం వ్యక్తం చేశారు.

సుదర్శనాచార్యులుకు ఘనసన్మానం

సన్మానిస్తున్న చింతలపల్లి గ్రామస్తులు

సంగెం/పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 30: సంగెం మండలం చింతలపల్లికి చెందిన అర్చకుడు డాక్టర్ సముద్రాల సుదర్శనాచార్యులను సోమవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అర్చకులు సుదర్శనాచార్యులు జ్యోతిష్య శాస్త్రంలో తిరుపతి తిరుమల దేవస్థానం డాక్టరేట్‌తో పాటు స్వర్ణకంకణాన్ని బహూకరించింది. ఈమేరకు గ్రామస్తులు భవానీ శంకరాలయంలో ఆయన్ను గజమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

చర్చి నిర్వాహకులకు విరాళం అందజేస్తున్న నాయకులు

చర్చి నిర్వాహకులకు రూ.5లక్షల విరాళం

కాశీబుగ్గ, సెప్టెంబర్ 30: నగరంలోని 18వ డివిజన్‌లో ఉన్న సీబీసీ చర్చి ఆధునీకరించి మంగళవారం ప్రారంభించనున్నారు. ఈమేరకు కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్‌రాజ్, ఎండీ అయూబ్ రూ.5లక్షలు అందజేశారు. చర్చి కమిటీకి శుభాకాంక్షలు తెలిపి పూలమాలతో సన్మానించారు. పాస్టర్ బాబ్జీ, కార్పొరేటర్లు వస్కుల బాబు, కవిత, ఫుర్‌ఖాన్, బస్వరాజ్ శిరీషా, బాలినే సురేశ్, చింతాకుల అనిల్, బొగి సువర్ణ, సురేష్‌జోషి, గుండు చందన, పద్మ పాల్గొన్నారు.

వర్గీకరణకు అడ్డువస్తే సహించేదిలేదు

వర్ధన్నపేట, సెప్టెంబర్ 30: ఎస్సీ వర్గీకరణకు అడ్డు వస్తే సహించేది లేదని మాదిగ అఖిలపక్షం, ఐక్య సంఘాల ప్రతినిధులు హెచ్చరించారు. సోమవారం వర్ధన్నపేటలో నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. అనంతరం సభలో అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పునిచ్చిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణకు సానుకూలంగా స్పందించి, ఇందుకు అధ్యయనాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. కానీ మాల సామాజిక వర్గానికి చెందిన నాయకులు మాత్రం అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, మిద్దెపాక రవీందర్, కంజర్ల రవి, మహేశ్, జన్ను రాములు, ఎలిషా, జన్ను రాజు, వల్లందాసు కుమార్, కొండేటి సత్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దు

వరంగల్ చౌరస్తా/గిర్మాజీపేట, సెప్టెంబర్ 30: రోడ్డుపై వ్యాపారాలు నిర్వహించే చిరువ్యాపారులు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దని వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ అన్నారు. సోమవారం వరంగల్ హెడ్ పోస్టాఫీస్ నుంచి సీకేఎం హాస్పిటల్ వెళ్లే దారిలో ఉన్న పండ్లు, పూల దుకాణదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రసూతి వైద్య సేవలు అందించే హాస్పిటల్‌కు ప్రధాన రోడ్డుమార్గంలో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే వ్యాపారులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, నగరంలోని వరంగల్ చౌరస్తా, బట్టలబజార్, బస్టాండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా తన సిబ్బందితో ఇంతెజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్ ట్రాఫిక్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకున్నారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు సూచనలు చేశారు. ఎస్సై వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

ఆహారశుద్ధితోనే ఆరోగ్యం

వరంగల్ చౌరస్తా, సెప్టెంబర్ 30: మానవుడి ఆరోగ్యంపై ఆహార శుద్ధి సైతం తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని కేంద్ర ఆహారశుద్ధి పరిశ్రమల మంత్రిత్వశాఖ సలహాదారు డాక్టర్ పోలెపాక మోహన్ అన్నారు. సోమవారం 36వ డివిజన్ చింతల్‌లో ఆడెపు ఫౌండేషన్ చైర్మన్ ఆడెపు వెంకటేశ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆహార శుభ్రత, శుద్ధి చర్యలు పాటించే మహిళలు సంబంధిత పరిశ్రమల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. అందుకు ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఎంటర్ ప్రైన్యూర్స్ పథకం తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఆదర్శ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలంపై అధికారుల విచారణ

వివాదాస్పద స్థలంలో విచారణ చేస్తున్న అధికారులు

నెక్కొండ, సెప్టెంబర్ 30: మండల కేంద్రంలోని హనుమాన్ బజార్‌లో యాదవ సంఘం నాయకులు గ్రామ పంచాయతీ స్థలాన్ని కబ్జా చేశారనే ఫిర్యాదులపై మండల రెవెన్యూ యంత్రాంగం, గ్రామ పంచాయతీ అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. వివాదాస్పద స్థలాన్ని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హంస నరేందర్, జీపీ కార్యదర్శి సదానందం సందర్శించి యాదవ సంఘం సభ్యుల సమక్షంలో విచారణ చేపట్టారు. తాము భూమిని కొనుగోలు చేసి అందరి సమక్షంలో హద్దులు ఏర్పాటు చేసుకున్నామని, కొన్న భూమికి ముందు రోడ్డు వైపు ఉన్న స్థలం యాదవ కులస్తుల మోటబావి భూమి అని రెవెన్యూ రికార్డుల్లో ఉందని యాదవ సంఘం నాయకులు రికార్డులను చూపించారు. కాగా, జీపీ భూమిని కబ్జా చేశారని వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని న్యాయవాది కొమ్ము రమేశ్‌యాదవ్, మాజీ ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, బండారి అయిలయ్య అన్నారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము కొనుగోలు చేసిన స్థలం వరకే రిజిస్ట్రేషన్ చేసుకున్నామని, యాదవకులస్తులకు చెందిన మోటబావి స్థలాన్ని జీపీ స్థలంగా పేర్కొంటూ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తమపై తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యాదవసంఘం నాయకులు రాపాక లచ్చులు, విజేందర్, బి.ముత్తయ్య, లెంకలపల్లి కుమార్ పాల్గొన్నారు.

సేవలందించిన ఉద్యోగులను మరిచిపోరు

మాట్లాడుతున్న ఎంఈవో కొర్ర సారయ్య

పశువైద్యాధికారిని సన్మానిస్తున్న వైద్యులు

నర్సంపేట, సెప్టెంబర్ 30: తమకు సేవలు అందించిన ఉద్యోగులను రైతులు మరిచిపోరని నర్సంపేట పశువైద్యశాల ఏడీ డాక్టర్ బీ.నర్సింహారెడ్డి అన్నారు. మండలంలోని గురిజాలలోని పశువైద్యాధికారి వీఎల్‌ఓ సత్యనారాయణ ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశం సోమవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు అందుబాటులో ఉండి సేవలు అందిస్తే ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. డాక్టర్ వింధ్య, పారామెడికల్ స్టాఫ్ అన్వేశ్, మాషుక్, రాజ్‌కుమార్, మధుకర్ పాల్గొన్నారు.

నిబద్ధతతోనే సమాజంలో గుర్తింపు

నర్సంపేట రూరల్: నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తే సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఎంఈవో కొర్ర సారయ్య అన్నారు. మండలంలోని ముత్యాలమ్మతండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం సోమవారం జరిగింది. ఎంఈఓ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. వెంకటస్వామిని ఘనంగా సన్మానించి మెమోంటో అందించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం రమాదేవి, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య, మాజీ జిల్లా అధ్యక్షుడు గుంటి రాంచందర్, భాస్కర్ ఉన్నారు.

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

చెన్నారావుపేట: అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మీతోపాటు ఉపాధ్యాయులు పదకొండు ఏళ్లుగా పనిచేసి బదిలీపై వెళ్తుండగా విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. వారిని ఘనంగా సత్కరించారు.

ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలి

నర్సంపేట రూరల్: ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ వైద్య కళాశాల, భాంజీపేట పీహెచ్‌సీల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జీపీ సిబ్బంది పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఆయన మాట్లాడుతూ కోవిడ్ సమయంలో పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు, ప్రభుత్వ వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ మురళి, పీహెచ్‌సీ వైద్యాధికారి అరుణ్‌చంద్ర, మనోజ్ఞ, వాసవి ఉన్నారు.

మహిళలు ఏదైనా సాధించవచ్చు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

మహిళా సంఘాలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రేవూరి

సంగెం, సెప్టెంబర్ 30: మహిళలు తలచుకుంటే ఏదైనా సాధిస్తారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని శాంతి మండల సమాఖ్య 18వ వార్షిక మహాసభ సోమవారం మండల కేంద్రంలోని సమాఖ్య భవన్‌లో జరిగింది. ఎంఎస్ అధ్యక్షురాలు కర్నె కల్యాణి అధ్యక్షత వహించగా ప్రగతి నివేదికను సభ్యులకు చదివి వినిపించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో సమర్థంగా పనిచేస్తున్నారని అన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. అనంతరం మహిళా సంఘాలకు రూ.30కోట్ల చెక్కును అందజేశారు. కార్యదర్శి టి.రాజమణి, కోశాధికారి ఎన్.రేణుక, ఎంపీడీఓ రవీందర్, తహసీల్దార్ రాజ్‌కుమార్, యూనియన్ బ్యాంకు మేనేజర్ అనిల్, ఏపీఎం డి.కిషన్ పాల్గొన్నారు.

'భగీరథ'లో సమస్యలు రావద్దు

గీసుగొండ: మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యలు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మండల కార్యాలయంలో నీటి సరఫరా సహాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు ఇష్టానుసారంగా పాతవారిని తొలగించి కొత్త ఆపరేటర్లను పెట్టటం సరికాదన్నారు. తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో కమలాకర్, ఎంపీవో ప్రభాకర్ పాల్గొన్నారు. కాగా, స్వచ్ఛతా హీ భారత్ కార్యక్రమంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో పీహెచ్‌సీ వైద్యాధికారి దేవేందర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యాశిబిరాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సందర్శించి మాట్లాడుతూ జీపీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్ రీయాజుద్దీన్, ఎంపీడీవో కమలాకర్, ఎంపీవో ప్రభాకర్, పల్లె దవాఖాన వైద్యులు కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

స్మార్ట్‌కార్డు కోసం ఆరెపల్లి ఎంపిక

ప్రభుత్వం (రేషన్ కార్డు, హెల్త్‌కార్డు కలిపి) ఇవ్వనున్న స్మార్ట్ కార్డు దరఖాస్తుల స్వీకరణకు మండలంలోని ఆరెపల్లిని పైలట్ ప్రాజక్టు కింద ఎంపిక చేసినట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఊకల్ రైతు సహకార సంఘం మహాజన సభలో ఆయన మాట్లాడుతూ స్మార్ట్‌కార్డు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం అక్టోబర్ 17న ప్రారం